# మంత్రి హరీశ్‌రావుకు అపూర్వ స్వాగతం

**కోరుట్లకు వచ్చిన అమాత్యుడుకి పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలికిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు**

మెట్‌పల్లి/కోరుట్ల, అక్టోబర్ 6: పట్టణంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి హాజరైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావుకు అపూర్వ స్వాగతం లభించింది. పట్టణంలోని ఐబీ రోడ్డులోని వంద పడకల ఏరియా హాస్పిటల్ ప్రారంభోత్సవానికి శుక్రవారం మంత్రి హాజరయ్యారు. అయిలాపూర్ రోడ్డులోని కేరళ బీచ్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు మంత్రికి స్వాగతం పలికేందుకు పెద్ద సంఖ్యలో నాయకులు తరలివచ్చారు. దారి పొడవునా బీఆర్‌ఎస్ శ్రేణులు మంత్రికి స్వాగతం పలుకుతూ భారీ ఎత్తున స్వాగత తోరణాలు, కటౌట్లు ఏర్పాటు చేశారు. మంత్రికి కోరుట్ల నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, ఎస్పీ భాస్కర్, తదితర ఉన్నతాధికారులు, నాయకులు పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గంలో వంద పడకల ఏరియా హాస్పిటల్‌కు చేరుకున్న మంత్రి హరీశ్‌రావుకు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, వైద్యాధికారులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. మంత్రి వంద పడకల దవాఖానతో పాటు సిటీ స్కాన్ సెంటర్, ఇతర విభాగాలను ప్రారంభించారు. కోరుట్ల పట్టణ శివారులోని కోనరావుపేట రోడ్డులో నిర్మించిన రెండు పడకల జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అక్కడి నుంచి పక్కనే ఉన్న మినీ స్టేడియంలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణానికి బయలు దేరి వెళ్లారు.


కోరుట్లలోని జర్నలిస్ట్ కాలనీ అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి హరీశ్‌రావు

### పోలీసుల భారీ బందోబస్తు

కోరుట్లలో మంత్రి హరీశ్‌రావు పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎస్పీ భాస్కర్ బహిరంగ ప్రాంగణ బందోబస్తును పర్యవేక్షించారు. భద్రతకు సంబంధించి పోలీసులకు భద్రతాపరమైన సూచనలు చేశారు. వంద పడకల ఏరియా హాస్పిటల్ వద్ద పోలీసులు కొద్దిమంది మాత్రమే దవాఖానలోకి అనుమతించారు. మంత్రి పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. బందోబస్తులో డీఎస్పీలు రవీందర్‌రెడ్డి, రవీంద్రకుమార్, సురేశ్, సీఐ ప్రవీణ్‌కుమార్, లక్ష్మీనారాయణ, జిల్లాలోని ఎస్ఐలు, ప్రత్యేక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమంలో రాష్ట్రం దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు
- మాదాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీఎం బ్రేక్ ఫాస్ట్ ప్రారంభం


కోరుట్ల రూరల్ : మాదాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అల్పహారాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

కోరుట్ల రూరల్, అక్టోబర్ 6: ప్రజా సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా నిలిచిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం మరో వినూత్న పథకానికి శ్రీకారం చుట్టిందని, పాఠశాల విద్యార్థులకు అల్పాహార పథకాన్ని ప్రారంభించడం అభినందనీయమని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం మాదాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని జిల్లా అదనపు కలెక్టర్ దివాకరతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులను పరిచయం చేసుకొని వారితో కలిసి టిఫిన్ చేశారు. ఎమ్మెల్యే కింద పాఠశాలకు చెందిన విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు, గ్లాసలను ఉచితంగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పౌష్టికరమైన ఆహారాన్ని అందించేందుకు అల్పాహారం పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన జరుగుతుందని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, ఎంపీపీ తోట నారాయణ, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, వైస్ ఎంపీపీ చీటి స్వరూప, జిల్లా సర్పంచుల ఫోరం గౌరవాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, జిల్లా రైతు బందు సమితి కన్వీనర్ చీటి వెంకట్రావు, సహకార సంఘం అధ్యక్షుడు గడ్డం ఆదిరెడ్డి, ఎంపీటీసీ చేకూరి కృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బాజోజి శ్రీనివాస్, ఆర్డీవో రాజేశ్వర్, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ కిషన్, డీఎల్‌పీవో శంకర్ ,తదితరులు పాల్గొన్నారు.

### నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 6: వేములకుర్తి గ్రామంలో ఎన్ఆర్‌జీఎస్ నిధులు రూ.16 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ప్రారంభించారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలు, యువకులకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్లతో కలిసి పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ సున్నం నవ్యశ్రీ సత్యం, ఎంపీటీసీ దేశెట్టి మమత రాజారెడ్డి దంపతులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేతో పాటు డాక్టర్ సంజయ్ కల్వకుంట్లలను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, పల్లె ప్రగతితో గ్రామాల ముఖచిత్రమే మారిపోయాయన్నారు. గ్రామాల్లో సీసీ రోడ్లతో పాటు డ్రైనేజీలు, సబ్‌స్టేషన్, రైతు వేదికలు ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికలు పూర్తి కాగానే యువతకు లైబ్రేరీ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని, మరింత అభివృద్ధికి తన తనయుడు సంజయ్ కల్వకుంట్లను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరీ, జడ్పీటీసీ కంఠం భారతి, వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు పోన్‌కంటి వెంకట్, తహసీల్దార్ ప్రకాశ్, ఎంపీడీవో ప్రభు, సింగిల్ విండో చైర్మన్ అంకతి రాజన్న, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఉప సర్పంచ్ అసతి పెద్దరాజన్న, బీఆర్‌ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు ఎలాల దశరథ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు జగన్‌రావు, కంటం రమేశ్, డాక్టర్ పెంట లింబాద్రి, పోతరాజు శివరాజం, ఆరె రాజ్‌కుమార్, ప్రభాకర్, నేమూరి సత్యనారాయణ, సోమ ప్రభాకర్, నేరెళ్ల దేవేందర్, జేడీ సుమన్, రెబ్బాటి రాజేందర్, మహేశ్, సంగం సాగర్, గంగాధర్, కొప్పుల శ్రీనివాస్, సాగర్, ఆనంద్, జీవన్, తుక్కారాం, రాజన్న, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా

**: బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ కల్వకుంట్ల**

రానున్న ఎన్నికల్లో తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుట్ల బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల అన్నారు. తన తండ్రిని ఆదరించినట్లుగా తనను ఆదరిస్తే విద్యా, వైద్యం, ఐటీ రంగాల్లో మరింత అభివృద్ధి చేసి యువతకు ఉద్యోగావకాశాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. గల్ఫ్ బాట పట్టకుండా స్థానికంగా ఆర్థికాభివృద్ధి చెందడానికి స్వయం ఉపాధి అవకాశాలకు పెద్దపీట వేస్తామని, వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా నూతన పద్ధతుల్లో సాగుకు యువ రైతులకు మరింత సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.


మల్యాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవిశంకర్

# అర్హులందరికీ గృహలక్ష్మి

- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- 450 మందికి గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలు, బతుకమ్మ చీరల పంపిణీ

కొడిమ్యాల(మల్యాల), అక్టోబర్ 6: రాష్ట్రంలో గుడిసేలేని గ్రామాలను చూడాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని, అర్హులందరికీ గృహలక్ష్మి అందిస్తామని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మల్యాల మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన 450 మందికి గృహలక్ష్మి ప్రొసీడింగ్ పత్రాలు, బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ కొండగట్టు ఆలయ అభివృద్ధిపై దృష్టిసారించినట్లు చెప్పారు. ఎన్నికల ముందు గ్రామాల్లోకి వచ్చే వారిని ప్రజలు నమ్మవద్దని సూచించారు. అందుబాటులో ఉండి అభివృద్ధి చేసే వారికి ఓటు వేయాలని కోరారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముందుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మిట్టపెల్లి విమల, జడ్పీటీసీ కొండపల్కల రామ్మోహన్‌రావు, సింగిల్ విండో చైర్మన్లు బోయిన్‌పల్లి మధుసూదన్ రావు, ముత్యాల రాంలింగారెడ్డి, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సుభాన్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు మిట్టపెల్లి సుదర్శన్, సర్పంచులు పొన్నం సరోజన-మల్లేశంగౌడ్, లచ్చన్న, బద్దం తిరుపతి రెడ్డి, గడిగొప్పుల రమేశ్, కట్కూరి తిరుపతి, గొడుగు కొమరస్వామి, గొట్టె హన్మాండ్లు, మండల కో ఆప్షన్ సభ్యుడు అజహర్, వైస్ ఎంపీపీ పొతాని రవి, ఏఎంసీ వైస్ చైర్మన్ శివ, రైతు బంధు సమితి మండల కన్వీనర్ అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి, కొండగట్టు డైరెక్టర్లు నర్సయ్య, సురేందర్, ఎంపీడీవో వెంకటేశం, ఎంపీవో వాసవి, నాయకులు భూపతిరెడ్డి, వలీ మహ్మద్, అశోక్, మల్లారెడ్డి, నగేశ్, గంగమల్లు, రౌతు రవి, మల్యాల బుచ్చయ్య, తదితరులున్నారు.

### బీఆర్‌ఎస్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యం


మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న చంద్రశేఖర్‌గౌడ్

రాయికల్, అక్టోబర్ 7: బీఆర్‌ఎస్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొల్లపల్లి చంద్రశేఖర్‌గౌడ్ అన్నారు. రాయికల్ మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీపీ లావుడ్యా సంధ్యారాణి-సురేందర్ నాయక్, జడ్పీటీసీ అశ్విని జాదవ్, ఏఎంసీ చైర్మన్ మారంపల్లి రాణితో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కుమ్మరిపల్లి, చర్లకొండాపూర్, రామాజీపేట, మంగ్యానాయక్ తండాలో బీటీ రోడ్లకు పనులకు, చింతలూరు మంగ్యా నాయక్ తండా, వస్తాపూర్ గ్రామాల్లో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం బతుకమ్మ చీరలు, కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచులు స్వప్న, రాజ్యలక్ష్మి, రమాదేవి, బంగారి, శ్రీనివాస్ గౌడ్-సుమలత, ప్యాక్స్ చైర్మన్లు మల్లారెడ్డి, ముత్యంరెడ్డి, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దొంతి నాగరాజు, ఎంపీడీవో సంతోష్ కుమార్, నాయకులు కోల శ్రీనివాస్, తలారి రాజేశ్, గన్నె రాజారెడ్డి, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

### విశ్రాంత పీడీకి సన్మానం


కోచ్‌ను సన్మానిస్తున్న యువకులు

మెట్‌పల్లి, అక్టోబర్ 6: కానిస్టేబుల్ ఉద్యోగాల ఎంపికకు శిక్షణ ఇచ్చిన మెట్‌పల్లి పట్టణానికి చెందిన విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ ఆల్‌రౌండర్ గంగాధర్‌ను శుక్రవారం ఏడుగురు యువకులు సన్మానించి తమ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన పాండ్ర వీసం రాజ్‌కిరణ్, ఇంద్రాల విశాల్, మహ్మద్ సాదుల్లా, వినుకొండ గణేశ్, అల్లె రవికుమార్ ఉన్నారు.

### బొడ్డెమ్మ వేడుకలు

అప్పారావుపేట గ్రామంలో శుక్రవారం మహిళలు పీట బొడ్డెమ్మ వేడులను నిర్వహించారు. చిన్న బతుకమ్మకు తొమ్మిది రోజుల ముందు నిర్వహించే వేడుకల్లో భాగంగా పీటపైన బతుకమ్మను పేర్చి ఆడారు.

**- కొడిమ్యాల, అక్టోబర్ 6**



### సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మారుతీనగర్, అక్టోబర్ 6: పట్టణంలోని సాయిరాం కాలనీలో గల ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో సీజనల్ వ్యాధులపై రోగులకు వైద్యురాలు వాణిరెడ్డి శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులపై నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మహిళలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ, సాత్వీక ఆహారాన్ని తీసుకోవాలని పేర్కొన్నారు. ఇక్కడ వైద్య సిబ్బంది, మహిళలు, తదితరులు ఉన్నారు.